కర్నూలు । నంద్యాల
వార్త
13 ఆగస్టు 2025 బుధవారం పేజీలు 4

## వాడవాడలా.. హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు

**- 100మీటర్ల జాతీయ పతాకంతో నంద్యాలలో భారీ ర్యాలీ**



**నంద్యాల టెక్కె, 12 ఆగస్టు, ప్రభాతవార్త:** ప్రజల్లో దేశభక్తి ఉట్టిపడేలా హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ.ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాలు పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని పురస్కరించుకుని మంగళవారం నంద్యాల టెక్కె మార్కెట్ యార్డు నుండి గాంధీచౌక్ వరకు 100 మీటర్ల జాతీయ పతాకంతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా గాంధీచౌక్ నందు ఉన్న మహాత్మగాంధీ విగ్రహానికి మంత్రి ఫరూక్, కలెక్టర్ రాజకుమారిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈర్యాలీని మంత్రి ఎన్ఎండి.ఫరూక్, కలెక్టర్ రాజకుమారిలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ దేశమంతా ప్రజలు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు ఉత్సాహంగా జరుపుకుంటున్నారని ప్రతి ఒక్కరు దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల జీవిత గాథలను గుర్తు చేసుకుని దేశాభివృద్ధికి పునరంకితమవ్వాలని పిలుపునిచ్చారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో కులాలు, మతాలు, విభిన్న జాతులు మమేకమై దేశ పురోభివృద్ధికి పాటుపడాలన్నారు. కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జరుపుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగానే పట్టణంలో నిర వ్వహించిన భారత జాతీయజెండా ర్యాలీలో వివిధ పాఠశాలల విద్యార్థులు, జిల్లా అధికారులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటుకోవడం సంతోషదాయకమన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించి అభివృద్ధికి సహకరించాలి

**: సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్.**

**ఆదోని ఆగస్టు 12 ప్రభాతవార్త :** ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించి – అభివృద్ధికి సహకరించాలి ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ పేర్కొన్నారు. మంగళవారం ఆదోని మున్సిపల్ కార్యాలయంలో, కూడా ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించడం ద్వారా మాత్రమే ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలి" అని అన్నారు. పట్టణాలు మరియు గ్రామాల మధ్య సమన్వయం కలిగించి మౌలిక వసతులను మెరుగుపరచడం, అక్రమ నిర్మాణాలను అరికట్టడం, పచ్చదనం పెంపు వంటి అంశాల్లో చురుకైన పాత్ర వహించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా (కూడా) చైర్మన్ సోమశెట్టివెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. నాన్ లేఔట్ లను అరికట్టి ప్రభుత్వ ఆదాయాన్ని పెంపొందించడానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పట్టణ ప్రణాళిక, అభివృద్ధి నియమాలు, భవన నిర్మాణ అనుమతులు, పర్యావరణ పరిరక్షణ, శానిటేషన్, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ–పట్టణ ప్రాంతాల్లో ఉన్న నాన్ లేఅవుట్లను గుర్తించి, సంబంధిత వ్యక్తులకు ప్రభుత్వ నిబంధనలను వివరించి, వాటి అమలు కోసం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిఎల్పిఒ తిమ్మక్క, ప్లానింగ్ ఆఫీసర్లు విజయ భాస్కర్, మోహన్‌కుమార్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# సరిదిద్దుకుంటేే..సరి..!

- సరిదిద్దుకోకుంటే ఏమవుతుందో చెప్పేసినట్లు సమాచారం.!
- ఎమ్మెల్యేల అక్రమాల రిపోర్ట్ మొత్తం అధిష్టానం టేబుల్ మీద..
- అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల నుంచే ఎమ్మెల్యేల మీద ఆరోపణలు..?
- ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆలూరు నియోజకవర్గం పై ప్రత్యేక నిఘా..?
- ప్రజలకి, ప్రజాప్రతినిధులపై నమ్మకం సన్నగిల్లు తుందని అధిష్ఠానం ఆందోళన..!



**ప్రభుత్వానికి మంచి పేరు రావాలన్నా.. చెడ్డ పేరు తేవాలన్నా.. శాసనసభ్యులే కీలకం. నియోజకవర్గాల్లో వాళ్ళు, వాళ్ల అనుచరుల వ్యవహారాలు, ప్రవర్తనను బట్టే ప్రభుత్వం మీద ప్రజలకు ఓ అభిప్రాయం కలుగుతుంది. కానీ! ప్రస్తుతం ఏపీలోని చాలా మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలు కట్టు తప్పుతున్నారన్న నివేదికలు అందుతున్నాయట ప్రభుత్వ పెద్దలకు. దాన్ని దృష్టిలో పెట్టుకునే అధిష్ఠానం పదే పదే హెచ్చరిస్తున్నారు. అమరావతికి పిలిచి వన్ టు వన్ మాట్లాడుతున్నారంటా. ఇప్పటికే ఇలా కొంత మంది ఎమ్మెల్యేలని పిలిచి ముఖాముఖి మాట్లాడారట. వారి మీద వస్తున్న ఆరోపణలు, సరి చేసుకోవాల్సిన అంశాలను, సరిదిద్దుకోకుంటే ఏం అవుతుందో కూడా ఫేస్ టు ఫేస్ చెప్పేస్తున్నారు సీఎం. ఎంత చెప్పినా.. కొందరిలో ఏ మాత్రం మార్పు కనిపించకపోవడంతో.. ముఖ్యమంత్రిలో అసహనం పెరుగుతోందట.**



**కర్నూలు ఆగష్టు13, ప్రభాతవార్త ప్రతినిధి :** అక్రమ ఇసుక, ఎర్రమట్టి రవాణా, పేకాట క్లబ్బులు, అడ్డగోలు రియల్ ఎస్టేట్ దందాల్లాంటి వాటిలో కొంతమంది ఎమ్మెల్యేలు తమ షాడో ఎమ్మెల్యేలతో చేయిస్తూ అవినీతిలో పీకల్లోతున కూరుకుపోయారన్న ఆరోపణలున్నాయి. ప్రతి జిల్లాలో కొంతమంది ఇబ్బందికరంగా మారారు. అదేమంటే! గత ఎన్నికల్లో పెట్టిన ఖర్చులు తిరిగి రాబట్టుకోవాలి, వచ్చే ఎలక్షన్స్ లో పెట్టుబడులు పెట్టాలి.. ఏమీ చేయకుంటే డబ్బులు ఊరికే రావు కదా అంటూ.. సెటైర్స్ సైతం వేస్తున్నారట కొందరు. ఈజీగా డబ్బులు వచ్చే లిక్కర్, అక్రమ రేషన్, ల్యాండ్, శాండ్ మాఫియాలు ఎమ్మెల్యేల కనుసన్నల్లోనే నడుస్తున్నాయన్నది నియోజక వర్గాల టాక్. ఆ సమాచారం మొత్తం సీఎం టేబుల్ మీదికి చేరిందట. దాన్ని చూసి ఉలిక్కిపడ్డ సీఎం వెంటనే నష్ట నివారణ చర్యలు చేపట్టినట్టు చెప్పుకుంటున్నారు. ఆ క్రమంలోనే రోజూ కొందర్ని పిలిచి మాట్లాడుతున్నారంటా. మారాలి.. మీరు మారాలని చెబుతున్నారు. కర్నూలు జిల్లాలో ఓ ఎమ్మెల్యే ఏడాదిలో కోట్లు సంపాదించారని మాట్లాడుకున్న మాటలు బయటికి వచ్చి కలకలం రేపాయి. అందులో నిజానిజాల సంగతి ఎలా ఉన్నా! నిప్పు లేకుండానే పొగ వచ్చిందా అన్నది కొందరి ప్రశ్న. ఇక కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు ప్రతి పనిలో వాటాలు ఇవ్వాల్సి వస్తోందట. కొత్త వెంచరా..వాటా..ఇచ్చెయ్.. లిక్కర్ షాపా.. సిండికేట్లోకి తోసేయ్.. అన్న పరిస్థితులే ఉన్నట్టు చెప్పుకుంటున్నారు. కూటమిలో టీడీపీతో పాటు జనసేన నాయకులు కూడా బాగా హైపర్ గా ఉన్నారట. ఇది కూడా సీఎం కు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యేల మీద ఇంత భారీ స్థాయిలో అవినీతి ఆరోపణలు రావడం ఇదే మొదటిసారి అని అంటున్నారు ప్రజలు. సాధారణంగా రెండు మూడేళ్ళ తర్వాత శాసనసభ్యుల మీద అసంతృప్తులు పెరుగుతుంటాయి. కానీ ఈసారి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరో నెల నుంచే పరిస్థితి తేడాగా ఉందట. దీంతో ఇప్పుడే ఇలా ఉంటే... ఇక ముందు ముందు ఎలా అన్న టెన్షన్ కూడా..

• వివరాలు 2లో

## ప్రతి ఇంటా జాతీయ జెండా..

**: జేసీ డా.నవ్య**



**కర్నూలు, ఆగస్టు 12, ప్రభాతవార్త :** స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రతి ఒక్కరు పాలు పంచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. గత వేడుకల లాగానే ఈసారి కూడా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని ఆమె సూచించారు. యువజన సంక్షేమ శాఖ సెట్కూరు క్లస్టర్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో సిల్వర్ జూబిలీ డిగ్రీ కళాశాల నుంచి బిర్లాగేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ హర్ ఘర్ తిరంగా ర్యాలీలో జాయింట్ కలెక్టర్ నవ్య, 28 బెటాలియన్ కల్నల్ ప్రసాద్, క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు, సీఈఓ సెట్కూరు కె.వేణుగోపాల్ మొదలగు వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నవ్య మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రజలలో దేశ భక్తి పెంపొందించడానికి, మరియు నేటి యువత కు స్వాతంత్రం కొరకు పోరాటం చేసిన యోధుల గురించి తెలియజెసేందుకు వివిధ కార్యక్రమాలు చేపడున్నామన్నామని తెలిపారు



# జయహో... రాఘవేంద్ర నమో నమామీ..!

- కన్నుల పండువగా శ్రీ రాఘవేంద్రస్వామి మహా రథోత్సవం
- వైభవంగా ఉత్తరారాధన వేడుకలు
- స్వామివారికి వసంతోత్సవం
- శ్రీ రాఘవేంద్రస్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- భక్తులతో.. శ్రీమఠం పరిసరాలు









**మంత్రాలయం, ఆగస్టు12, ప్రభాతవార్త;** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మహా రథోత్సవం మంగళవారం కన్నుల పండువగా జరిగింది. జయహో... రాఘవేంద్ర నమోనమామీ అంటూ భక్తులు భక్తిపారవశ్యంలో మునిగితేలారు. శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ సప్త రాత్రోత్సవాల్లో భాగంగా ఉత్త రారాధన వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగ ంగా స్వామివారి బృందావనానికి ఉదయం నుంచే పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ, నిర్మల విసర్జనసేవ, రాయర పాదపూజ, మహామంగళహారతి తదితర పూజలు చేశారు. అనంతరం వసంతోత్సవం నిర్వహించారు. రంగులు చల్లుకుంటూ తమ భక్తిని చాటుకున్నారు. పీఠాధిపతి భక్తులకు భవిష్యవాణి వినిపించారు. లక్షల సంఖ్యలో భక్తుల మధ్య జయహో రాఘవేంద్ర అంటూ మహా రథోత్సవం నిర్వహించారు. ఈ రథోత్సవంలో పీంఠధిపతి హెలికాప్టర్తఓ పుష్పాలను రథంపై అభిషేకించారు. ఉత్సవాల సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డిలు స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. తరలివచ్చిన భక్తులకు శ్రీ మఠం ఆధ్వర్యంలో అన్నదానం, పార్కింగ్ సౌకర్యం, తాగునీరు, వైద్య సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో పండిత కేసరి రాజా ఎస్.గిరియాచార్, ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు శ్రీనివాసరావు, సురేష్ కోణాపూర్, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహామూర్తి, పీఆర్వో వ్యాసరాజ ఆచారి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# అడ్డదారిలో.. ఆరోగ్యమిత్ర..!

**: ప్రైవేటు ఆసుపత్రులకు కేసులు పంపించి సొమ్ము చేసుకుంటున్న ఆరోగ్యమిత్ర సిబ్బంది**

**: ఆరోగ్యశ్రీ సేవలకు విఘాతం**

**ఆర్ఎంపిల తరహాలో ఆరోగ్యసేవలు డబ్బులకు దాసోహం అవుతున్నాయి. ఎవరు డబ్బులు ఆశ చూపితే ఆయాప్రైవేటు ఆసుపత్రులకు కేసులు పంపిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో సేవలు ఆశించాల్సిన ఆరోగ్యమిత్రలు అడ్డదారులు ఎంచుకుంటున్నారు. ఆరోగ్యశ్రీ క్రింద వైద్యసేవలు అందించాల్సిన ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ హెల్ప్‌లైన్ ఆరోగ్యమిత్ర బృందం తమ సేవలు నిరుపేదలు, అట్టడుగు వర్గాలకు ఆరోగ్యశ్రీ పరిధిలోని రోగులకు అందించాల్సి ఉండగా అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ ఉండటం తీవ్ర చర్చినీయాంశంగా మారింది. ఆరోగ్యశ్రీ క్రింద వైద్యం చేయాల్సిన రోగి ఆసుపత్రికి వస్తే వారి వివరాలు తెలుసుకుని అందుకు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తూ మెరుగైన వైద్యసేవలు ఉచితంగా ఎలా పొందాలో రోగి వారి బంధువులకు తెలియజేయాల్సి ఉంటుంది. అయితే ఎవరైనా ఆసుపత్రికి చికిత్సనిమిత్తం వచ్చారంటే చాలు వారి వివరాలు తెలుసుకుని ఆరోగ్యశ్రీ పరిధిలోనికి వచ్చే కేసులను కూడ కొందరు ఆరోగ్యమిత్రలు వారికి నచ్చిన ప్రైవేటు ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారు. దీనిపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.**


**ఆలూరు రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త** ఫలానా గ్రామం నుంచి ఫలానాకేసు వచ్చిందని పేషంట్‌ను మీ ఆసుపత్రిని పంపిస్తున్నామని ముందుగానే సమాచారం అందిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో కేసు వచ్చాక వైద్యం పొంది తిరిగి ఇంటికి వెళ్లే వరకు ఆరోగ్యమిత్రలు ఆ కేసు వివరాలు..

• వివరాలు 2లో

# శ్రీశైలం రిజర్వాయర్ నుండి పరుగులిడుతున్న గంగమ్మ

**: శ్రీశైలం జలవిద్యుత్ కేంద్రాల్లో ముమ్మర విద్యుత్ ఉత్పత్తి**

**: 4 గేట్లతో కొనసాగుతున్న నీటి విడుదల**



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు12, ప్రబాతవార్త** కృష్ణమ్మ పరుగులతో శ్రీశైలం రిజర్వాయర్ జలకళను సంతరించుకుంది. ఈ ఏడాదిలో ముచ్చ టగా మూడవ మారు శ్రీశైలం డ్యాం రెడియల్ క్రస్ట్‌గేట్లను తెరచి దిగువ సాగర్‌కు నీటిని విడుదల చేసారు. ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గత జులై మాసంలో 08వ తేదిని శ్రీశైలం డ్యాం వద్దకు చేరుకోని నీటిని విడుదల చేయడం జరిగింది. అదే విధంగా జులై మాసంలో 23 వ తేదిన రెండవమారు ఇంజనీర్లు క్రస్ట్‌గేట్టను తెరచి నీటిని విడుదల చేయడం జరిగింది. అదే విధంగా ఆగస్టు మాసం 12వ తేదిన మూడవమారు డ్యాం రెడియల్ క్రస్ట్‌గేట్లను తెరిచి నీటిని సాగర్‌కు పంపుతున్నారు. శ్రీశైలం జలాశయంకు వరద నీరు పెరగడంతో డ్యాం ఇంజనీర్లు మంగళవారంనాడు ఉదయం 4 రెడియల్ క్రస్ట్‌గేట్లను తెరచి నీటిని విడుదల చేయడం జరిగింది. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు రెండు జలవిద్యుత్ కేంద్రాల్లో జేన్–కో అదికారులు ఉత్పత్తి ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. గడచిన ఇరవైనాలుగు గంటల్లో కుడిగట్టు కేంద్రంలో 15.107 మిలియన్ యూనిట్లు, ఎడయగట్టు కేంద్రంలో 16.802 మిలియన్ యూనిట్లు మొత్తం 31.909 మిలియన్ యూనిట్ల విధ్యుత్ ఉత్పత్తిని గావించి జేన్ కో అదికారుల గ్రిడ్‌కు అనుసందానం చేసారు. కాగా ఎగువ పరివాహక ప్రాంతాలో బారి వర్షాలు కరుస్తున్న నేపధ్యాంలో ఎడతేరపి కుండా శ్రీశైలం డ్యాంకు అత్యదిక క్యూసేక్యుల నీరు వచ్చిచేరుతుంది. వచ్చిచేరుతున్న వరద నీటి శ్రీశైలం జలవనరులశాఖ అదికారులు ఎప్పటికప్పుడు అంచన వేస్తు క్రస్ట్‌గేట్ల నుండి నీటిని విడుదల చేసే ప్రక్రియ కొనసాగిస్తున్నారు. ఈ నేపధ్యాంలోనే శ్రీశైలం రిజర్వయర్ క్రస్ట్‌గేట్లను మంగళవారం ఉదయం 8 గంటల సమయానికి 04 రెడియల్ క్రస్ట్‌గేట్లను 10 అడుగుల ఎత్తు మేరకు తేరచి దిగువకు 1,08,628 క్యూసేక్యుల నీటిని విడుదల చేస్తున్నారు. వరద ప్రవాహ వేగంనుబట్టి గేట్ల సంఖ్యను పెంచడం, తగ్గించడం జరుగుతుంది. కాగా శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల స్పిల్ వే నుండి 68,580 క్యూసేక్యుల నీరు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 30,605 క్యూసేక్యుల నీరు, సుంకేసుల నుండి 52,548 క్యూసేక్యుల నీరు, హంద్రీ నుండి 5,640 క్యూసేక్యుల నీరు మొత్తం 2,10,286 క్యూసేక్యుల నీటి ప్రవాహం ఇన్‌ప్లోగా వచ్చి చేరుకుంది. శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్ధ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్‌కు మంగళవారం సాయంత్రం 6గంటల సమయానికి నీటిమట్టం 883.00 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్ధ్యం 204.3520 టియంసిలుగా నమొదు అయింది.



## ఆకస్మిక తనిఖీ.

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**ఆదోని రూరల్ ఆగస్టు 12 ప్రభాతవార్త :** పెద్ద తుంబళం పోలీసు స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను, రికార్డుల గదిని, ఫిర్యాదుల విభాగంను పరిశీలించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణ కు చర్యలు చేపట్టాల న్నారు. జిల్లా ఎస్పీ తో పాటు పెద్ద తుంబళం ఎస్సై మహేష్ కుమార్ , పోలీసు సిబ్బంది ఉన్నారు.

## దేశభవిష్యత్తు యువతపై అధారపడి ఉంది

**– ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ**

**ఆళ్లగడ్డ, ఆగష్టు 12, ప్రభాతవార్తః** దేశ భవిష్యత్తు నేటి యువతపై అధారపడి ఉందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ పేర్కొన్నారు. మంగళవారం జాతీయ యువత దినోత్సవం సందర్భగా ఆళ్లగడ్డ పట్టణంలోని టిఎస్ ఫంక్షన్ హాల్ నందు విద్యార్థులతో ఏఎస్‌కే అఖీల అనే కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రైవేట్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియతో ముఖాముఖీగా చర్చించారు. ప్రభుత్వ వైద్యశాలలో సరైన వైద్యం అందడం లేదని గ్రామీణ ప్రాంతాల్లో రవాణాసౌకర్యానికి రోడ్లు సరిగా లేవని విద్యావ్యవస్థలో విద్యార్థులకు సరైన మౌలిక వసతులు కల్పించేదిశలో కృషిచేయాలని అలాగే ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువత ఉద్యోగాలు, ఉపాధి కల్పన దిశగా కృషిచేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈసందర భంగా ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలో ఏ సమస్య అయినా సరే విద్యార్థులు యువత నా దృష్టికి తేస్తే తప్పక సమస్య పరిష్కరించి తక్షణమే చర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. నేటియువత సరైన మార్గంలో క్రమశిక్షణతో కలిగిన జీవితాన్ని జీవించేవిధంగా అటు కళాశాలలకు, తల్లిదండ్రులకు, మంచిపేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆమె తెలిపారు.



# యూరియా పంపిణీలో అక్రమాలను అరికట్టండి..!

**రుద్రవరం, ఆగస్టు 12, ప్రభాతవార్త :**

రుద్రవరం మండలంలో వరినాట్లు ముమ్మరంగా వేస్తున్నందువల్ల రైతాంగానికి కలుపు నివారణ కోసం గడ్డిమందుతో పాటు యూరియా కలుపుకొని చల్లటానికి అవసరమైన యూరియా మందులు ప్రభుత్వ రైతుసేవాకేంద్రాల్లో, సొసైటీల్లో దొరకడం లేదు. ప్రైవేట్ వ్యాపారస్తుల వద్ద అరకొర దొరికినా వ్యాపారస్తులు రూ.265కు అమ్మాల్సిన యూరియాను రూ.450 నుంచి రూ.500లకు అమ్ముతున్నారు. అంతే కాకుండ దుబ్బు గుళికలు, జింకు, ఇతర కాంప్లెక్సు ఎరువులు కొంటేనే యూరియా ఇస్తామని చెబుతున్నారు. ఫలితంగా రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. అందువల్ల మండల వ్యవసాయాధికారిణి సుమతి వెంటనే జోక్యం చేసుకుని రుద్రవరం మండలానికి అవసరమైన యూరియాను వెంటనే అన్ని రైతుసేవాకేంద్రాలకు, సొసైటీలకు సరఫరా చేసి రైతులందరికీ సబ్సిడీ ధరలకే యూరియాను ఇవ్వాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రుద్రవరం మండల కమిటీ నాయకులు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు, మండల అధ్యక్షులు గురెడ్డి, సహాయ



కార్యదర్శి నరేష్, రైతులు నరసింహారెడ్డి, నారాయణ, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు మాట్లాడుతూ రుద్రవరం మండలంలో మొత్తం 43,500 ఎకరాల వరకు వ్యవసాయభూమి సాగు అవుతుండగా, వరినాట్లు సుమారు 20వేల ఎకరాల వరకు ఈనెలలో నాటడం ముమ్మరంగా సాగుతున్నది.ప్రభుత్వం వారు ఇప్పటివరకు రుద్రవరం మండలంలో 16రైతు సేవా కేంద్రాలు ఉంటే కేవలం ఏడు రైతుసేవాకేంద్రాల్లో మాత్రమే అరకొరయూరియా సరఫరా చేస్తున్నారు.అరకొర కేటాయించిన చోట అధికారపార్టీ నాయకుల అండదండలతో ఉన్నవారికి యూరియా దొరికే పరిస్థితి ఉన్నది.మండలానికి 300 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ఇప్పటివరకు కేవలం 84మెట్రిక్ టన్నులు మాత్రమే కేటాయించడం చూస్తుంటే జిల్లా వ్యవసాయ్యాధికారులకు , రాష్ట్రప్రభుత్వానికి రుద్రవరం మండల రైతుల పట్ల ఎంత వివక్ష చూపుతున్నారో స్పష్టమవుతుంది.జిల్లా వ్యవసాయ యంత్రాంగం మాత్రం అసలు కొరతే లేదని అనటం పరిపాటిగా మారిందన్నారు. ఇప్పటికైనా జిల్లా, మండల స్థాయి అధికారులు జోక్యం చేసుకుని మండలానికి అవసరమైన యూరియాను వెంటనే సరఫరా చేయాలని, బ్లాక్ మార్కెట్‌ను, అధికధరలను అరికట్టాలని, ప్రతి రైతు సేవా కేంద్రంలో రైతులకు సరిపడ యూరియాను సబ్సిడీకి పంపిణీ చేయాలని కోరారు. అలా జరగని పక్షంలో రైతులంతా ఆందోళనకు సిద్ధమవుతారని, ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు.

**వ్యవసాయాధికారిణి సుమతి వివరణ:** మండలంలో యూరియా కొరత ఉంది. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. రెండు, మూడు రోజుల్లో ఎనిమిది గ్రామాల రైతు సేవాకేంద్రాలకు యూరియా వస్తుందని, మిగిలిన గ్రామాలకు త్వరలోనే తెప్పిస్తాం. ప్రైవేటు వ్యాపారస్తులు అధికధరలకు విక్రయించకుండ చర్యలు తీసుకుంటాం.

## చెరువును తలపిస్తున్న పంట పొలాలు

**తుగ్గలి, ఆగస్టు 12,ప్రభాతవార్త :**



గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు,వంకలు పొంగిపొర్లి పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. పంట పొలాలు నీట మునుగడంతో రైతులు దిక్కు తోచని స్థితిలో తలలు పట్టుకొని తీవ్ర ఆవేదనకు గురి అవుతున్నారు. మండల పరిధిలోని జి.ఎర్రగుడి గ్రామంలోని వివేకానంద అనే రైతుకు 712,713,714 సర్వే నెంబర్‌లో 5ఎకరాలలో మొక్కజొన్న,చిక్కుడు,గుండుమల్లెల పంటలను సాగు చేశాడు. భారీ వర్షాలకు జొన్నగిరి, కడగొమ్ము పారడంతతో పలాలలో మొకాలు లోతు నీరు నిలిచి పోవడంతో సుమారు రూ.3 లక్షలు పెట్టుబడి పెట్టిసాగు చేస్తున్న పంటలు మునిగి పోవడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత భారీగా రైతులు నష్టపోతున్న అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు కన్నీరు మున్నీరయ్యారు. తమను ప్రభుత్వ ఆదుకోవాలని రైతులు కోరారు.

## గ్రంధాలయ పితామహుడు రంగనాథ్‌న్‌కు ఘన నివాళీలు

**పత్తికొండ, ఆగస్టు 12, ప్రభాతవార్త :**



స్తానిక గ్రంధాలయంలో గ్రంధాలయ శాస్త్ర పితామహుడు ఎస్.ఆర్.రంగనాథన్ 133వ జయంతి సంధర్భంగా గ్రంధాలయ ఇన్‌చార్జ్ విశ్వనథ్‌రెడ్డి, విశ్రాంత అధికారి ఎస్.రామ్‌కుమార్ ఆయన చిత్ర పటనికి పూలమాలలు వేసి ఘనంగ నివాళీలు అర్పించారు. వారు మాట్లాడుతు గ్రంధలయ శాస్త్ర అభివృద్ధికి ఎస్,ర్.రంగనాథన్ సేవలు ఎనలేనివని,ఆయన కృషికి పద్మశ్రీ పురష్కారం దక్కిందని తెలిపారు. ఆయన జయంతి సంధర్భంగా ఆగష్టు 12న గ్రంధాలయాధికారి దినోత్సవముగా జరుపుకుంటున్నామని వారు తెలిపారు.

## స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచిత ప్రయాణం

**- కడప జోనల్ ఛైర్మెన్ నాగరాజు**

**నంద్యాల టెక్కె, 12 ఆగస్టు, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15నుండి ప్రారంభించనున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చని కడప జోనల్ ఛైర్మెన్ పూల నాగరాజు తెలిపారు. మంగళవారం నంద్యాల ఆర్టీసీ డిపోను ఛైర్మెన్ తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించారు. డిపో బస్‌స్టేషన్ ఆవరణలోని ప్రయాణ ప్రాంగణాన్ని పరిశీలించి ఉచిత బస్సు సౌకర్యంపై మహిళా ప్రయాణీకులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఛైర్మెన్ నాగరాజు మాట్లాడుతూ నంద్యాల డిపోలో 493బస్సులు ఉన్నాయని వాటిలో 378 బస్సులు పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఉన్నాయని వాటిలో మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలకు భద్రతా పరిరక్షణతోపాటు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు. నంద్యాల పర్యటనకు వచ్చిన జోనల్ ఛైర్మెన్ నాగరాజును రీజినల్ మేనేజరు రజియా సుల్తానా, ఇంచార్జి డిపో మేనేజరు వినయ్‌కుమార్‌లు స్వాగతం పలికి సత్కరించారు. సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా కొరత లేకుండా చేస్తాం..

**-సంతజూటూరు పికప్ ఆనకట్ట వద్ద కేసికెనాల్ గేట్లు మూసివేత**

**బండిఆత్మకూరు, ఆగస్టు 12, ప్రభాతవార్తః**



మండలంలో యూరియా,ఎరువుల కొరత రానివ్వకుండా కేసికెనాల్ చైర్మన్ బన్నూరు రామ లింగారెడ్డి మంగళవారం మండలంలోని సంత జూటూరు పికప్ ఆనకట్ట వద్ద కేసికెనాల్ గేట్లు మూసివేశారు. బన్నూరు రామలింగారెడ్డి మాట్లాడుతూ పార్నపల్లె, ఏ కోడూరు గ్రామాలో కేసికెనాల్ వెంట ఉన్న వరిపంట పొలాలు నీటి ఉధృతికి మునిగిపోవడం వల్ల మంగళవారం సంతజూటూరు పికప్ ఆనకట్ట వద్ద కెసికెనాల్ గేట్లు మూసివేయడం జరిగిందన్నారు. పార్నపల్లె, ఏ కోడూరు గ్రామ రైతులు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు లాయర్ కృష్ణారెడ్డికి వరిపంట పొలాలు మునిగిపోతున్నాయని తెలియజేయడంతో మంగళవారం గేట్లు మూసివేయడం జరిగిందని తెలిపారు. మండలంలోని రైతాంగానికి యూరియా సరఫరా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈఏడాది ముందస్తు వర్షాలు కురియడం ప్రభుత్వం చొరవతో సాగునీరు ముందుగా విడుదలకావడంతో అంచనాలకు మించి పంటసాగు విస్తీర్ణం పెరిగిందన్నారు. యూరియా కృత్రిమ కొరత సృష్టించడంతో కొంత మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మండలంలో యూరియా ప్రతిఒక్క రైతుకు అందించే బాధ్యత ఈప్రభుత్వం తీసుకుంటుందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి కృషిచేస్తున్నారని తెలిపారు. టిడిపి మండల అధ్యక్షులు లాయర్ కృష్ణారెడ్డి, కెసికెనాల్ డీఈ రవికుమార్, సాయిబాబారెడ్డి, బైరెడ్డి మధు, మోక్షేశ్వర్‌రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, పార్నపల్లె, ఏ కోడూరు, పరమటూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి బాలికల వాలీబాల్ పోటీలకు అనంత విద్యార్థినిలు ఎంపిక

**ఆళ్లగడ్డ, ఆగష్టు 12, ప్రభాతవార్తః**



క్రీడాదినోత్సవం సందర్భంగా ఈనెల 7న నంద్యాలలో నిర్వహించిన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో ఆళ్లగడ్డ పట్టణంలోని అనంత జూనియర్ కళాశాల విద్యార్థినిలు అసియా, రుక్సానా, స్వాతిలు పాల్గొని మంచి ప్రతిభను కనబరిచారు. అందుకు ఈనెల 17, 18, 19 తేదిల్లో తిరుపతిలో జరిగే జోనల్‌స్థాయి బాలికల వాలీబాల్ పోటీలకు ఎంపీకయ్యారు. అనంత విద్యాసంస్థల అధినేత అనంత రామసుబ్బారెడ్డి విద్యార్థినిలను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టులో మంత్రాలయం ఎమ్మెల్యే సోదరులు, కుటుంబ సభ్యులు

**దేవనకొండ, ఆగస్టు 12, ప్రభాతవార్త;**



మండలంలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టులో కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ కౌలుట్ల చెన్నకేశవస్వామి వారిని మంగళవారం మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, సతీమణి కాచాపురం సర్పంచ్ వై.జయమ్మ, ఆదోని మాజీ ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి దంపతులు, మాజీ టీటీడీ బోర్డు సభ్యులు వై.సీతారామిరెడ్డి, సతీమణి మంత్రాలయం ఎంపీపీ వై.గిరిజమ్మ, కర్నూలు జిల్లా వైఎస్సార్సీపీ ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి దంపతులు, అనంతపురం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి కుమారుడు ఉరవకొండ వైఎస్సార్సీపీ యువ నాయకుడు వై.భీమ్‌రెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ మాజీ చైర్మన్, దేవనకొండ మండల వైఎస్సార్సీపీ డాక్టర్స్ వింగ్ అధ్యక్షులు కోటకొండ హనుమంతరెడ్డి వారికి స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వారికి శాలువా, పూలమాలలతో సన్మానించారు. అనంతరం పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్మమంలో పండితులు విద్యాధర్, చెన్నకేశవులు, ఆలయ ఉద్యోగులు, చెల్లెలిచెలిమల వైఎస్సార్సీపీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, కోటకొండ తేనెల సుంకన్న, నాయుడు పాల్గొన్నారు.

## విద్యార్థులులకు నులిపురుగులు పై అవగహన..

**ఎమ్మిగనూరు రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త :**



ఎమ్మిగనూరు మండలం మాచమానదొడ్డి గ్రామంలో విద్యార్థులు లకు నులిపురుగుల సంక్రమణ వ్యాప్తిని ఎలా అడ్డుకోవాలని అవగాహన కల్పించారు.డాక్టర్ సాయి కిరణ్ తెలిపారు.మంగళవారం ఈ సందర్బంగా డాక్టర్ సాయి కిరణ్, ప్రధాన ఉపాధ్యాయుడు శాంతి రాజు మాట్లాడుతు మండల పరిధి లోని మాచుమాన్ దొడ్డి గ్రామంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ ఆల్బెండజోల్ టాబ్లెట్లను, పిల్లల్లో మలవిసర్జన తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోకపోవడం, కలుసిత ఆహారం తీసుకోవడం వలన కడుపులోని పేగుల్లో నులిపురుగులు వృద్ధి చెందుతాయి.అలాగే ఏకాగ్రత లోపించి చదువుపై దృష్టి పెట్టలేకపోవడం రక్తహీనత పోషకాహార లోపం వంటి అనారోగ్య సమస్యలు తలెత్తి పిల్లల మానసిక శారీరక పెరుగుదలపై ప్రభావం చూపుతాయని తెలిపారు. నులిపురుగుల వ్యాప్తిని అడ్డుకోవాలంటే వేళ్ళ గోర్లు శుభ్రంగా ఉంచుకొని పరిశుభ్రమైన నీరు త్రాగాలని ఆహారంపై మూతలు ఉంచాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇందిరా ,అపర్ణ, లత , ఆశ వర్కర్ శ్రీదేవి పాల్గొన్నారు.

## యూరియా కొరతను తీర్చండి..

**ఆస్పరి,ఆగష్టు 12,ప్రభాతవార్త:**



మండలంలోని రైతులకు యూరియా కొరను ఈర్చాలని రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శిలు మధురెడ్డి,జి.రంగస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆస్పరిలో వ్యవసాయ కార్యాలయంలో ఏవో నరేంద్రకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు యూరియా లేక రైతులు చాల ఇబ్బంది పడుతున్నారని, వారికి సరైన సమయంలో యూరియా సరిపడినంతత అంధించి రైతులను ఆదుకోవాలన్నారు. అదే విధంగా రైతులకు బయో కంపెనీల మందులు ఇస్తూ మోసం చేస్తున్నారని అరోపించారు. తక్షణమే వ్యవసాయశాఖ అధికారులు మందుల షాపుల యజమానులపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఆంధోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక నాయకులు వెంకట్రాముడు, రాముడు, మల్లయ్య, శ్రీను,రవి,కృష్ణ, ఈరన్న, చలపి,బద్రి, ప్రకాష్, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణతోనే మెరుగైన ఆరోగ్యం

**: జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ అంకిరెడ్డి**

**చాగలమర్రి, ఆగస్టు 12, ప్రభాతవార్త :**



చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే నులిపురుగులను నిర్మూలించడం అత్యంత ముఖ్యమని జిల్లా ప్రోగ్రాం అధికారి అంకిరెడ్డి అన్నారు. మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా చాగలమర్రి పట్టణంలో 10, 11 అంగన్ వాడీకేంద్రాలు, జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కస్తూర్బా పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీని ఆయన పరిశీలించారు. అంకిరెడ్డి మాట్లాడుతూ1నుంచి 19ఏళ్లలోపు చిన్నారులు, యువతలో నులిపురుగుల కారణంగా ఎదుగుదల మందగించడం, నీరసం, రక్తహీనత, చదువులో ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలతో బాధపడతారన్నారు. వీటిని నివారించేందుకు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్ర వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. అపరిశుభ్రత వల్లే నులిపురుగులు సంక్రమిస్తాయని, వ్యక్తిగత శుభ్రత పాటించడంతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చాగలమర్రి మండలంలో 9,104 మంది విద్యార్థుల లక్ష్యం కాగా 8,740 మందికి ఈ మాత్రలు వేసినట్లు ఆయన తెలిపారు. వైద్యులు ఇమ్రాన్, ఎంపిహెచ్ఇఓ శివరామయ్య, డిప్యూటీ డివైహెచ్ఈఓ విజయభారతీ, సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, హెచ్ఏ మనోహర్, హెచ్ఎంలు, ఆరోగ్యకార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి నాటులో కొసలు తుంచి నాటడం ప్రయోజకరం - ఏఓ స్వాతి

**వెలుగోడు, ఆగస్టు 12, ప్రభాతవార్తః**



రైతులు వరి నాటు సమయంలో నాటే ముందు కొసలు తుంచి నాటడం వలన కాండం తలచుపురుగు నివారించడమే కాకుండా పిలకలు ఎక్కువగా వచ్చి పంట దిగుబడి పెరిగే ప్రయోజనం ఉందని వెలుగోడు మండల వ్యవసాయాధికారిణి స్వాతి అన్నారు. మంగళవారం వెలుగోడు మండలంలోని మోతుకూరు, మాధవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని అమె నిర్వహించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ వర్షాలు కురిసినప్పుడు పొలం నీరు నిల్వ ఉండకుండా చిన్న కాలువ ఏర్పాటు చేసుకొని నీటి బయటకు పంపే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మొక్కజొన్న, సోయాబీన్ పంటలు సాగు చేసినప్పు నీరు ఎక్కువ నిలువ, వాతావరణం తేమ వలన మచ్చతెగుళ్ళు, కుళ్ళి తెగుళ్ల వచ్చే అవకాశం ఉందన్నారు. దీని నివారణకు కార్బన్డిజ ం లేదా మాఇంకో జోక్ సిలింద్ర నాశనిని 2 నుండి 3 గ్రాముల చొప్పున లీటర్ నీటిలో కలుపుకొని పిచికారి చేయాలన్నారు. ఈ పంట నమోదు చేసుకున్న వారికి ప్రభుత్వ సబ్సిడీ స్కీముకు అర్హులౌతారన్నారు. రైతులు పాల్గొన్నారు.

## చిన్నపాటి వర్షానికే జగనన్న కాలనీలో వర్షపు నీరు

**-సీసీ రోడ్లు నిర్మించి వసతులు కల్పించాలి-సీపీఎం**

**పాములపాడు రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్తః**



మండలంలోని రుద్రవరం సమీపంలో ఉన్న జగనన్న కాలనీలో జూటరు, రుద్రవరం, కృష్ణారావు, తుమ్మలూరు గ్రామాలకు చెందిన ప్రజలు జగనన్న కాలనీలో నివసిస్తున్నారు. సోమవారం రాత్రి కురిసిన వర్షానికి జగనన్న కాలనీలోకి వర్షపునీరు వచ్చాయి. సీపీఎం పార్టీ నాయకులు స్వామన్న, వెంకటేశ్వరావు, మేకల రాజు కాలనీని పరిశీలించారు. వారు మాట్లాడుతూ జగనన్న కాలనీలో సీసీ రోడ్లు నిర్మించి వీధి లైట్లు తాగునీటి కొళాయిలు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాత్రి సమయాల్లో విష పురుగులు అధికంగా తిరుగుతున్నాయని కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు స్పందించి జగనన్న కాలనీకి తక్షణమే రోడ్లు, లైట్లు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించాలి

**: బైర్లూటి వైద్యాధికారి పవన్‌కుమార్**

**ఆత్మకూరు, ఆగష్టు12,ప్రభాతవార్త:**



నులిపురుగుల వలన రక్తహీనత ఏర్పడుతుందని, కడుపు నొప్పి వస్తుందని బైర్లూటి వైద్యాధికారి పవన్‌కుమార్ అన్నారు. మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అంగన్‌వాడి, ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో 1 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణి చేయడం జరిగింది. మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బోజనానికి ముందు బోజనం తర్వాత మల విసర్జన తర్వాత పరిశుభ్రంగా చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. ఆహార పదార్థాలను వేడివేడిగా తీసుకోవాలని, వాటిపై మూతలు ఎప్పుడు ఈగలు వాళ్లకుండ కప్పి ఉంచాలని తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 6,099 గాను 5,907 విద్యార్థులకు మాత్రలను పంపిణి చేయడం జరిగిందన్నారు. సూపర్‌వైజర్ రవణమ్మ, భ్రమరాంభ, సిహెచ్ఓ కుదుష్బాష, ఎంపిహెచ్ఓ మదు, సిహచ్ఓ, ఏఎన్ఎం, ఆశా, అంగన్‌వాడి కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అడ్డదారిలో.. ఆరోగ్యమిత్ర..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఎంత డబ్బులు చెల్లించారు, వారికి రావాల్సిన పర్సెంటేజీ లెక్కలు వేసుకుని అందిన కాడికి డబ్బులు దండుకుంటున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకు ఆర్ఎంపిలు వ్యవహరించే వ్యవహారశైలీ తెలియనిది కాదు. ఓపి తీసుకున్న సమయం నుంచి వైద్యపరీక్షలు, ఎక్స్ రే, సిటి స్కానింగ్, అనేక రకాల పరీక్షలంటూ అయ్యే ఖర్చులు, మందులు చెప్పుకొంటూ పోతే ఆయా కేసుల నుంచి వసూలు చేసిన సొమ్ములో ఆర్ఎంపిలకు పర్సెంటేజీల రూపంలో ఏ విధంగా డబ్బులు దండుకుంటున్నారో అదే తరహాలో ఆరోగ్యమిత్రలు ఆ పద్ధతిని ఎంచుకోవడం విశేషం. కొందరు ఆరోగ్యమిత్రలు కూడ ఆలూరు మండలంలో ఒక గ్రూపుగా ఏర్పడి ప్రైవేటు ఆసుపత్రి నిర్వాహకులు ఇచ్చే విందులు స్వీకరిస్తూ వారి సేవలు సామాన్యప్రజలకు అందించకుండ స్వలాభం కోసం అమాయకులను రెఫర్ చేస్తూ సొమ్ము చేసుకోవడం ఆలూరు మండలంలో చర్చనీయాంశమైంది. ఆరోగ్యశ్రీ పరిధిలో సేవలందించాల్సిన ఆరోగ్యమిత్ర సిబ్బంది ఇలా అడ్డదారులు తొక్కడాన్ని నివారించాల్సిన మేనేజర్ వారిని మరింత ప్రోత్సహించే విధంగా వ్యవహరిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తున్నది. ఆరోగ్యశ్రీ ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వస్తూ ఉంటే ఇలాంటి వారి వల్ల కూటమిప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే ప్రమాదం లేకపోలేదు. ఆలూరు మండలంలో కొందరు ఆర్ఎంపి, ప్రైవేటు వైద్యులు ఆరోగ్యమిత్రలకు డబ్బు ఆశ చూపి తమకు వచ్చే కమీషన్‌లో సగంసగం తీసుకుంటూ తమ వైపు తిప్పుకోవడం గొలుసుకట్టుగా ఆరోగ్యమిత్రలు మారడం విశేషం.ఈ ప్రైవేటు ఆసుపత్రులు ఇచ్చే సొమ్ముతో విందులు, వినోదాలకు దాసులు అయి కూటమిప్రభుత్వానికి వచ్చే మంచిపేరు రాకుండ నెట్‌వర్క్ వ్యవస్థ నిద్రావస్థలో ఉందనడానికి నిదర్శనంగా మారింది. ఆరోగ్యశ్రీని గాడిపెట్టాల్సిన వారు గాడితప్పడం పలు అనుమానాలకు తావిస్తున్నది. తక్షణమే స్పందించి దారి తప్పుతున్న ఆరోగ్యశ్రీ, ఆరోగ్యమిత్రను దారిలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆలూరు మండల ప్రజలు భావిస్తున్నారు. ఆరోగ్యశ్రీసేవలకు ఉన్న మంచిపేరును కొనసాగించేందుకు ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకుంటారని ఆలూరు మండల ప్రజలు ఆశిస్తున్నారు.

**వైద్యాధికారి వివరణ:**ఆరోగ్యశ్రీపై ఆరోపణలు వస్తున్నాయని ప్రశ్నించగా గతంలో కొందరు మాదృష్టికి తెచ్చారని ఆలూరు వైద్యాధికారి వాయిద్ ప్రభాతవార్తకు తెలిపారు. కొన్ని ప్రైవేటు ఆసుపత్రులకు రెపర్ చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి వారిపై విచారణ జరిపి ఆరోగ్యమిత్రలకు తెలియజేస్తామన్నారు. ఇలాంటివి ముందు ముందు జరుగకుండ తగుచర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## సరిదిద్దుకుంటే..సరి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** టీడీపీ, జనసేన అధిష్టానాలను వెంటాడుతున్నట్టు సమాచారం. అవినీతి ఆరోపణలు ఒక వైపు పెరుగుతుంటే... చాలా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు, జనానికి మధ్య ఉన్న లింక్ కూడా తెగిపోతోందట. ఈ విషయంలో కూడా సీఎం తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు సమాచారం. ఈ పరిణామాలు ఆందోళనకరంగా ఉన్నాయని, ఎమ్మెల్యేలు మారకుంటే... కొంప మునగడం ఖాయమని ఆయన అంచనాకు వచ్చేశారట. అందుకే నిత్యం వాళ్ళని హెచ్చరిస్తున్నట్టు చెబుతున్నారు. ఎమ్మెల్యే లు మారకపోతే భవిష్యత్ పరిణామాలు ఎలా ఉంటాయో సీఎంకు స్పష్టంగా తెలుసు. అందుకే ఆయన ఆందోళనగా ఎమ్మెల్యేల్ని ఒకింత కఠిన స్వరంతోనే హెచ్చరిస్తున్నట్టు చెబుతున్నారు. కొత్తగా ఎన్నికైన వాళ్ళు సైతం చెలరేగుతున్నారని, అందుకే వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోవద్దని కూడా హెచ్చరిస్తున్నట్టు సమాచారం. మరోవైపు ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆలూరు నియోజకవర్గాల నుంచి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న వాళ్ళ మీద నిరంతరం నిఘా పెట్టినట్టు తెలిసింది. నిఘా వర్గాలు ఇచ్చిన సమాచారాన్ని డైరెక్ట్ ఎమ్మెల్యేల ముందు పెట్టి ఏం చేద్దామో మీరే చెప్పండని ప్రశ్నిస్తున్నారట. మీరు సరి చేసుకోకుంటే నేను వదిలేసుకుంటానని కూడా సీఎం తేల్చి చెప్పినట్లు సమాచారం. తాను ఎలాగైతే తమ ఎమ్మెల్యేలతో మాట్లాడి గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్నానో బీజేపీ, జనసేన కూడా అలాగే చేయాలని ఆ పార్టీ పెద్దలకు చెప్పినట్లు సమాచారం. కూటమిలో ఏ పార్టీ మీద ఆరోపణలు వచ్చినా మొత్తం ప్రభుత్వం మీదే ప్రభావం పడుతుంది కాబట్టి అంతా జాగ్రత్తగా ఉండాలన్నది సీఎం అభిప్రాయం. తాజా కేబినెట్ మీటింగ్లో కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించి మంత్రులకు సైతం గట్టిగా చెప్పినట్టు తెలిసింది. మంచి పనులు, శక్తికి మించి అభివృద్ధి చేస్తున్నా... కొంత మంది చేస్తున్న వ్యవహారాల వల్ల ఆ అభివృద్ధి మొత్తం బూడిదలో పోసిన పన్నీరు అవుతుందని, అలా జరక్కుండా ఉండాలంటే అంతా మారాల్సిందేనని క్లారిటీగా చెప్పేస్తున్నారట సీఎం.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**చాగలమర్రి, ఆగష్టు 12,ప్రభాతవార్త :**



మండలంలోని చింతలచెరువు గ్రామంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని మంగళవారం నిర్వహించారు. స్థానిక సచివాలయ వెల్ఫేర్ భార్గవ్, ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయజెండా ఎగురవేయాలన్న లక్ష్యాన్ని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిడి దాదాపీర్, ఎఎన్ఎం. మాధవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మారెమ్మవ్వా.. చల్లగా చూడాలంటూ చల్లదనం...

**దేవనకొండ, ఆగస్టు12, ప్రభాతవార్త;**



జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ గద్దెరాళ్ల మారెమ్మవ్వ చల్లగా చూడాలని పల్లెదొడ్డి, గద్దెరాళ్ల గ్రామస్తులు చల్లదనం చేశారు. ఉదయాన్నే మహిళలు నియమ నిష్టలతో ఉండి అమ్మవారికి నైవేద్యాన్ని తయారు చేసి బోనపు కుండలో ఉంచుకుని పల్లెదొడ్డి గ్రామం నుంచి బోనపు కుండలతో బయలుదేరి కాలినడకన గద్దెరాళ్ల గ్రామానికి చేరుకున్నారు. అమ్మవారికి ఇష్టమైన నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతియేటా శ్రావణమాసం మూడో మంగళవారం అమ్మవారికి చల్లదనం చేస్తే పాడి, పంటలు సంమృద్ధితో పాటు పిల్ల పాపలతో సుఖసంతోషాలతో ఉంటామని గ్రామస్తుల నమ్మకం. అమ్మవారి చల్లదనాన్ని చూసేందుకు వేలాదిమంది భక్తాదులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని



అమ్మవారి మన్ననలు పొందారు. అమ్మవారి చల్లదనముకు ప్రతి ఇంట ఆడపడుచులు రాకతో పల్లెదొడ్డిలో పండగ వాతావరణం పులకరించింది. ఈ చల్లదనం కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దేవనకొండ సీఐ వంశీనాథ్ బందోబస్తు నిర్వహించారు.

## నులిపురుగు నివారణ మందులు తప్పని సరిగా వేయించుకోవాలి

**గోనెగండ్ల, ఆగస్టు 12, పభాతవార్త :**




విద్యార్థులు తప్పని సరిగా నులి పురుగుల నివారణ మందులను వేసుకొని ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని రాష్ట్ర వైద్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ రమనంతన్‌రావు,జిల్లా మలేరియా అధికారి నూకరాజు కోరారు.మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా వారు జిల్లాలోని పలు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు.అందులో బాగంగా మండల కేంద్రమైన గోనెగండ్లలోని పాఠశాలలను,అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులిపురుగు నివారణ మందులు అల్‌బెండాజోల్ మా త్రలను స్థానిక ఆసుప్రతి నుంచి ఉచితంగా తీసుకొని తల్లిదండ్రులు తమ పిల్లలకు వేయాలన్నారు.ప్రతి పాఠశాల లో విద్యార్థులకు ఉపాధ్యాయులు తప్పని సరిగా వేయాలని అన్నారు.ఈ మా త్రలను మొదటి ఏడాది నుంచి 19 ఏళ్ల వయస్సు ఉన్నవారి వరకు వాడాలని రక్తహీనం లేకుండా పిల్లల పెరుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.అలాగే అంగన్‌వాడీ కేంద్రాలలో ఈ మందులను ఏలా వాడుతున్నారు.అంగన్‌వాడీ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు.వాడేటప్పుడు తీసుకోవాలసిన జాగ్రత్తలను వివరించారు.చిన్నపిల్లలకు ఎలా వాడాలి,పెద్ద పిల్లలకు ఎలా వాడాలో వివరించారు.అలాగే మండలంలోని ఎంఈవోలతో ప్రత్యేక సమావేశం అయి మండలంలో ఎంత మంది పిల్లలు ఉన్నారు.వారికందరికి ఎలా మాత్రలను పంపిణీ చేస్తారని అడిగి తెలుసుకున్నారు.తప్పని సరిగా ప్రతి విద్యార్థికి ఈ మా త్రలు ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రంగావరళి ,మేర్సి గోల్డ్,పరమేశ్వరప్ప సిబ్బంది ఎంఈవోలు రామాంజినేయులు, నీలకంఠ పాల్గొన్నారు.

## రాతనలో కూలిన మట్టిమిద్దె..తప్పిన ప్రాణ నష్టం

**తుగ్గలి, ఆగష్టు 12, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని రాతన కొత్తూరు గ్రామంలో మంగళవారం కురిసిన భారీ వర్షానికి లాల్‌బాషా,శమినాల ఇల్లు(మట్టిమిద్దె) కూలిపోయిది. ఇంటిలోని పొలం పనులకు వెళ్ళడంతో ప్రాణ నష్టం తప్పింది. దీంతో కుటుంబసభ్యులు, కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. ఉన్న ఇల్లు కూలీ పోవడంతో వరు రోడ్డున పడ్డారు. గోడలు పూర్తిగా దెబ్బతినడంతో ఇల్లు కూలిందని స్తానికులు తెలిపారు. ప్రభుత్వం భధితులను వెంటనే ఆదుకోవాలని స్తానికులు ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రతి ఇంటా.. మువ్వన్నెల జెండా


**: ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటాలి..**
**: 1.1 కిలోమీటర్ల పొడవు తిరంగా ప్రదర్శనలో జిల్లా కలెక్టర్**



**కర్నూలు,ఆగస్టు 12, ప్రభాతవార్త :** ప్రతి ఇంటా మువ్వన్నెల జెండా ఎగురవేసి దేశభక్తిని చాటి చెప్పాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం ఉదయం నగరం లోని సుంకేసుల రోడ్డులో ఉన్న సెయింట్ జోసెఫ్ కళాశాల నుండి కొండారెడ్డి బురుజు వరకు 2,800 మంది సెయింట్ జోసెఫ్ కళాశాల విద్యార్థుల చే 1.1 కిలోమీటర్ల పొడవు గల మువ్వన్నెల జెండా ప్రదర్శనా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. హర్ ఘర్ తిరంగా ప్రదర్శనలో భాగంగా నిర్వాహకులు గ్లోబల్ టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ ఖాజా మాలిక్, సెయింట్ జోసెఫ్ కళాశాల సిబ్బంది, విద్యార్థుల సహకారంతో 1.1 కిలోమీటర్ల పొడవైన జాతీయ జెండాను ప్రదర్శించడం జరుగుతోందన్నారు..ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత భావాలు కలుగుతాయని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 15 వ తేదీ వరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. భారతదేశంలో ఇంతకు మునుపు గుజరాత్ రాష్ట్రంలో పొడవైన జాతీయ జెండాను ప్రదర్శించారని, ఇప్పుడు కర్నూలులో అంతకంటే పొడవైన 1.1 కిలోమీటర్ల పొడవు జాతీయ జెండాను ప్రదర్శించి, వరల్డ్ రికార్డ్స్ ఇండియా లో స్థానం సంపాదిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని రికార్డు చేసేందుకు వరల్డ్ రికార్డ్స్ అఫ్ ఇండియా కు చెందిన రిప్రజెంటేటివ్ వచ్చారని కలెక్టర్ తెలిపారు. ప్రదర్శనలో మూడు, నాలుగు సంవత్సరాల వయసుగల చిన్న పిల్లలు భారత మాత, సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, స్వామి వివేకానంద, అల్లూరి సీతారామరాజు తదితర స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకర్షించారు. ఈ సందర్భంగా ఎన్ సిసి విద్యార్థుల నుండి జిల్లా కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించారు. తిరంగా ప్రదర్శనలో జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, ఖాజా మాలిక్ (గ్లోబల్ టౌన్ షిప్ మేనేజింగ్ డైరెక్టర్), పవన్ సోలంకి (వరల్డ్ రికార్డ్స్ ఆఫ్ఇండియా రెప్రజెంటేటివ్), సెయింట్ జోసెఫ్ కళాశాలకు చెందిన డీన్(అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్) శౌరీలు రెడ్డి ప్రిన్సిపల్ శాంత, కళాశాల సిబ్బంది, ఎన్సిసి విద్యార్థులు, సెయింట్ జోసెఫ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

# తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు

**సమీప ప్రాంతాల్లో నీటి వనరులపై అధ్యయనం చేయాలి ..**



**కర్నూలు,ఆగస్టు 12, ప్రభాతవార్త :** మంగళవారం నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి, రాబోయే మూడు దశాబ్దాల పాటు ఎలాంటి తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో ప్రజారోగ్య సాంకేతిక, గ్రామీణ తాగునీటి సరఫరా, జలవనరుల శాఖల అధికారులతో పాటు నగరపాలక ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. నగర సమీప ప్రాంతాల్లో ఉన్న నీటి ప్రాజెక్టులు, నదులు, రిజర్వాయర్లకు సంబంధించి నీటి వనరులపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర పరిధి రోజురోజుకు విస్తరిస్తున్న నేపథ్యంలో రాబోయే మూడు దశాబ్దాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. అమృత్ 2.0 లో భాగంగా మున్సిపల్, ప్రజారోగ్య సాంకేతిక, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ, జలవనరుల శాఖలతో అధికారులతో సమన్వయ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా పలు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. తుంగభద్ర నది, హంద్రీ నది, సుంకేసుల రిజర్వాయర్, గోరుకల్లు రిజర్వాయర్ల నుండి నీటిని తరలించేందుకు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదిక రూపొందించామని పేర్కొన్నారు. జగన్నాథ గట్టు వద్ద 30 ఎంఎల్డి నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేసి, అందులోనుంచి ఏడాదిలో 7 నెలల పాటు తాగునీటిని వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుందని, మిగిలిన 5 నెలల కోసం మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుండి జగన్నాథ గట్టు వరకు పైప్‌లైన్ నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, జలవనరుల శాఖ ఎస్ఈ బాలచంద్ర రెడ్డి, ప్రజారోగ్య సాంకేతిక శాఖ ఆర్.రామ్మోహన్ రెడ్డి , గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ డిఎస్ఈ వి.అమల, పి.డబ్లు. ఎన్.ప్రసాద్ రావు, మున్సిపల్ ఎస్ఈ శేషసాయి, ఎంహెచ్ఓ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈలు గిరిరాజ్, నరేష్, క్రిష్ణలత, ఏఈ జనార్ధన్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**: పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో దౌర్జన్యానికి పాల్పడుతున్న కూటమి ప్రభుత్వం**
**: వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి**



**హోళగుంద ఆగస్టు 12 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఖూనీ చేస్తుందని పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం దౌర్జన్యానికి పాల్పడుతున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో కూటమి నాయకులు కార్యకర్తలు దౌర్జన్యానికి దిగి, రిగ్గింగ్ కు పాల్పడిందని అన్నారు. ప్రజలకు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకున్నేదుకు అవకాశం లేకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ దాడులకు పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైసిపి ఏజెంట్లపై దాడి చేసి, వారి వద్ద ఉన్న ఏజెంట్ ఫారం లను చింపివేసి, వైసిపి ఏజెంట్లను బయటకు నెట్టివేయడం అప్రజాస్వామికమని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని మండిపడ్డారు. రాష్ట్రంలోని ప్రజలు కూటమి ప్రభుత్వ దౌర్జన్యాలను గమనిస్తున్నారని,రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.ప్రజలకు జగన్ పై ఉన్న అభిమానాన్ని ఎవరు దెబ్బతీయలేరనీ,వైయస్ జగన్మోహన్ రెడ్డి మరల ప్రభంజనాన్ని సృష్టిస్తారని ఆయన అన్నారు.

# మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే..?



**ఆదోని ఆగస్టు 12 ప్రభాతవార్త :** మున్సిపల్ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఇళ్లలోపు నీళ్లు చేరాయని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి అన్నారు మంగళవారం ఆదోని పట్టణంలోని వర్షాల వల్ల నీట మునిగిన ఆవుదూడ వంక, వడ్డేగేరి, బోయగేరి, రాయనగర్ తో పాటు పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం చాలా కాలనీలో ఇళ్లలోకి నీరు చేరడం వల్ల అనేక ఇళ్లలోకి నీరు చేరి ప్రజల ఆహార ధాన్యాలు తడిసిపోయాయని, దీని ద్వారా అనేక కుటుంబాలు నిరాశ్రయులయ్యారు అని అన్నారు, కాబట్టి ఈ నెలంతా వర్షాలు ఉన్నాయి కాబట్టి ఏ సమయంలోనైనా మళ్ళీ వర్షాలు రావచ్చు కాబట్టి మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండి ముందు జాగ్రత్తగా అన్ని కాలువలను జేసిబి లతో పూడిక తీత పనులు యుద్ధ ప్రాతిపదికన చేయాలని తెలియజేశారు.వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం ఐతే మున్సిపల్ అధికారులు సిబ్బందిని 150 మందిని అదనంగా 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# మహానందిలో ఫారెస్ట్ ఫీల్డ్ డైరెక్టర్ పూజలు



**మహానంది, ఆగష్టు 12, ప్రభాతవార్తః** మహానందీశ్వరుని సన్నిధిలో ఫారెస్ట్ ఫీల్డ్ డైరెక్టర్ కాశీ విశ్వనాథ్‌రాజు పూజలు నిర్వహించారు. మంగళవారం కుటుంబ సమేతంగా రాగ ఆలయ ముఖమండపం వద్ద టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అనవాయితీ ప్రకారం కళ్యాణమండపంలో వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేంద్రశర్మ, హనుమంతు శర్మలు వేదమంత్రోచ ్చరణమధ్య ఆలయ సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి కండువా కప్పి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట డిఆర్వో హైమావతి, రామకృష్ణుడు, ఎస్‌డివోలు రాణాప్రతాప్, శ్రీను, బాష తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల కిడ్నీ మార్పిడి విజయవంతం

**ఆంధ్రప్రదేశ్ లోనే మొదటి సారి 5 ట్రాన్స్ ప్లాంట్ సర్జరీలు ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు**



**కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 12 ప్రభాతవార్త** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల యందు గత నెల 17 న దయాలసిస్ రోగికి కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ చేశామని సదరు వ్యక్తి ఆరోగ్యంగా ఉన్నాడని ఇందుకు కృషి చేసిన అవయవ దాత కుటుంబానికి, యూరాలజీ, నెఫ్రాలజీ, అనస్థీషియా విభాగపు వైద్యులకు అభినందనలు తెలిపారు...మంగళవారం సూపరింటెండెంట్ కార్యాలయంలో యందు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కిడ్నీ సమస్యతో బాధపడుతూ దయాలసిస్ చేయించు కుంటూ ఉన్న వ్యక్తి "జీవన్ దాన్" లో రిజిస్ట్రేషన్ చేయించు కోవడం ద్వారా అతనికి బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి కిడ్నీ జీవందాన్ ద్వారా అలాట్ చేయడం జరిగింది.పేషెంట్ సంబంధించిన డీటెయిల్స్..తరుణ్ 21/ ఎం కొత్తబనుక చర్ల (వి 1) పాములపాడు (మం) కర్నూలు నివసికి యాక్సిడెంట్ అవ్వడంతో కర్నూలు మెడికవర్ హాస్పిటల్ లో 09/జులై/2025 చికిత్స పొందుతూ 16వ తేదీన బ్రెయిన్ డెత్ అయిన పేషంట్ కి జీవనదాన్ వెబ్ సైట్ యందు రిజిస్ట్రేషన్ చేయించుకున్న పేషెంట్ అయిన గుర్రం గిరిధర్ 22/లీ కరివేముల వి ఎం కర్నూలు ఆయన పేషంట్ కి 16తేదీన అడ్మిషన్ చేసి కిడ్నీ సర్జరీ 17న అతనికి ప్రభుత్వ సర్వజన వైద్యశాల వైద్యులు విజయవంతంగా కిడ్నీ ట్రాన్స్పరెంట్ చేయడం జరిగిందని సదరు వ్యక్తి చక్కటి ఆరోగ్యంతో ఉన్నారని, ప్రజలకు అవయవదానంపై అవగాహన అవసరమని మరణంలో కూడా మరో 6,7 మందికి ప్రాణదానం చేయొచ్చని తెలిపారు. ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంట్ కొరకు అవసరం ఉన్నవారు జీవనదాన్ వెబ్ సైట్ యందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లోనూ బయట వ్యక్తులను సంప్రదించడం మంచిది కాదని జీవన్ దాన్ వ్యవస్థ అంతా పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు.ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ చేశామని అని అన్నారు. అవయవ దానం చేయండి ప్రాణదాతలు అవ్వండి అని అన్నారు అందుకే అన్ని దానాల్లోకెల్లా అవయవదానం గొప్పది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నెఫ్రాలజీ విభాగపు వైద్యులు డా. జిక్కి, డా.అనంత్, డా.వెంకటప్పకి రెడ్డి, డా.శ్రీధర్ శర్మ, యూరాలజీ ఇన్చార్జి ప్రొఫెసర్, డా. ముత్యశ్రీ, డా.బాల రవితేజ, ఆసుపత్రి ఇన్చార్జి సి ఎస్ ఆర్ ఎం ఓ, డా.వెంకటరమణ, డిప్యూటీ సి.ఎస్.ఆర్ ఎం ఓ, డా.పద్మజ, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, అనస్థీషియా విభాగపు హెచ్ఓడి, డా.విశాల, అనస్థీషియా ప్రొఫెసర్, డా.రామ్ శివ నాయక్, హాస్పిటల్ అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయం రాఘవేంద్రస్వామి భద్రత ఏర్పాట్లు పరిశీలన..

**- భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్**
**- 315 మంది పోలీసులతో బందోబస్తు**

**మంత్రాలయం, ఆగస్టు12, ప్రభాతవార్త;** మంత్రాలయం కొలువైన శ్రీ రాఘవేంద్రస్వామి 354వ సప్త రాత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన మహా రథోత్సవంలో జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ పాల్గొన్నారు. పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఫాల్కన్ వాహనం, డ్రోన్ కెమెరాలు, బాడీ ఒన్ కెమెరాలు, సీసీ కెమెరాలు వంటి తదితర భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పీఠాధిపతితో జిల్లా ఎస్పీ మాట్లాడారు. పీఠాధిపతి జిల్లా ఎస్పీని ఆశీర్వదించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దాదాపు 315 మంది పోలీసుల బలగాలతో ఉత్సవాల్లో ఏర్పాటు చేశామన్నారు. అనంతరం శ్రీమఠంలో క్యూలైన్, దేవాలయ ప్రాకారం, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. రాఘవేంద్రస్వామి మా రథోత్సవం సజావుగా జరుగుతుండడం పట్ల జిల్లా ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీతో పాటు ఎమ్మిగనూరు డీయస్పీ భార్గవి, స్పెషల్ బ్రాంచ్ సీఐ తేజమూర్తి,



మంత్రాలయం సీఐ రామాంజులు, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ వేణుగోపాలరాజు, మంత్రాలయం ఎస్ఐ శివాంజల్, శ్రీమఠం అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లుల కోసం ఎదురుచూస్తున్న గ్రామ సర్పంచ్‌లు..!?

**: గ్రామాలలో సొంత నిధులతో పారిశుద్ధ్య, అభివృద్ధి పనులు**
**: వర్షాకాలంలో నిధులు లేక ఆగిన గ్రామాల పరిపాలన**
**: 15వ ఆర్థిక సంఘం నిధులతోనే గ్రామాల అభివృద్ధికి పట్టు**
**: గ్రామ పంచాయతీల పరిధిలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక కథనం**




**ఆత్మకూరు, ఆగస్టు12, ప్రభాతవార్త:** గ్రామాలలో అభివృద్ధి లేక సంవత్సరం పాటు పూర్తి కావస్తున్న నేపథ్యంలో పెండింగ్ బిల్లుల కోసం ఎదురుచూస్తున్న గ్రామ సర్పంచ్‌లకు, గ్రామీణ ప్రాంతాలో నెలకొన్న సమస్యలు అధికంగా ఉన్నాయని చెప్పవచ్చు. గ్రామాలలో సొంత నిధులతో సర్పంచ్‌లు ప్రజా సేవ చేస్తున్న నేపథ్యంలో గ్రామాలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు, పారిశుద్ధ్య పనులు, డ్రైనేజి కాల్వల శుభ్రత, విద్యుత్ దీపాలు, గ్రామంలో ప్రజా సమస్యల కోసం కనీస మౌళిక సదుపాయాలు, పైప్పులైన్లు, మంచినీటి వసతులు కల్పించే దిశగా అభివృద్ధి పనులు కొనసాగాల్సి ఉంది. 15వ ఆర్థిక సంఘం నిధులతోనే గ్రామాల అభివృద్ధికి పట్టుకొమ్ముల ఉంటుంది. సంవత్సరం గడిచిన పెండింగ్ బిలుల్ల ఊసే లేకుండా పోయింది. ప్రస్తుతం గ్రామాలలో అధిక వర్షాలు పడుతున ్న నేపథ్యంలో దోమకాటును నివారించే విదంగా బ్లీచింగ్ పౌడర్ పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు ప్రతి సంవత్సరం ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. గ్రామాలలో ప్రజా సమస్యలను నీర్వీర్యం చేసే విదంగా ప్రభుత్వ పాలకులు, అధికారులు బడ్జెట్ నియమించక పోవడంతో సర్పంచ్‌లకు చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతోనే పెండింగ్‌లో నిలిచిపోయాయి. ఆత్మకూరు మండల పరిధిలో మొత్తం 16 గ్రామా పంచాయతీలో 3 గిరిజన గ్రామ పంచాయతీలు ఉన్నాయి. బైర్లూటి చెంచు గూడెం, సంజీవనగర్ తాండ, కొట్టాలచెరువు చెంచు గూడెంతో పాటు కృష్ణాపురం, అమలాపురం, వెంకటాపురం, సిద్దాపురం, ముష్టపల్లె, సిద్దపల్లె, నల్లకాల్వ, బాపనంతాపురం, కరివేన, కురుకుంద, వడ్లరామాపురం గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ గ్రామాలలో ప్రజా సమస్యలతో గ్రామ సర్పంచ్‌లు సొంతు నిధులు ఖర్చు చేస్తూ అలాగే ముందుకు కొనసాగుతున్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల కోసం ఎదురు చూస్తున్న సర్పంచ్‌లకు ప్రభుత్వం బాసట కల్పిస్తుందా లేక అలాగే వదిలి వేస్తుందా అనే విషయం తెలియాల్సి ఉంది. వర్షాలను దృష్టిలో ఉంచుకోని గ్రామ సర్పంచ్‌లకు కావాల్సిన మౌళిక సదుపాయాల కోసం ప్రత్యేక బడ్జెట్‌ను అధికారులు, పాలకులు కేటాయిస్తారా లేక బడ్జెట్ కేటాయించే వరకు సర్పంచ్‌లు సొంత నిధులతోనే ప్రజలకు సేవలు అందిస్తారా అనే విషయం వేచి చూద్దాం.

# పన్ను వసూళ్లలో అలసత్వం వహిస్తే చర్యలు..

**: నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



**కర్నూలు,ఆగస్టు 12, ప్రభాతవార్త :** మంగళవారం నగరపాలకకి ప్రధాన ఆర్థిక వనరైన పన్నుల వసూళ్లలో అధికారులు, సిబ్బంది అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణతో కలిసి రెవెన్యూ అధికారులు, అడ్మిన్ కార్యదర్శులతో పన్ను వసూళ్లపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. గత ఆర్థిక సంవత్సర ముగిసే నాటికి బకాయిలు ఉన్న ఆస్తి పన్నులను వెంటనే వసూలు చేయాలని, ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించిన సంబంధిత వారిపై చర్యలు తప్పవన్నారు. మొండి బకాయిల జాబితా అధికంగా ఉన్న అధికారులు, అడ్మిన్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అడ్మిన్‌లు సహచర కార్యదర్శులతో కలిసి ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల వసూళ్లపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ మాట్లాడుతూ.. ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల మొండి బకాయిలను వెంటనే రాబట్టాలని, మొండిదారులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అయినప్పటికీ స్పందన రాకపోతే చట్టప్రకారం నడుచుకోవాలని అదనపు కమిషనర్ సూచించారు.కార్యక్రమంలో ఆర్వో వాజిద్, ఆర్ఐ జిఎం శ్రీకాంత్, తిప్పన్న, సుహైల్, రాజు, శివశంకర్, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

# ఉరుకుంద ఈరన్నస్వామి హుండీ లెక్కింపు

**- నగదు రూ.1,33,56,261**
**- బంగారం 3 గ్రాముల 400 మి.మీ., సిల్వర్ 32 కేజీల 700 గ్రాములు**

**కౌతాళం, ఆగస్టు12, ప్రభాతవార్త;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయంలో మంగళవారం దేవవసా ్థ డిప్యూటీ కమిషనర్ కె.వాణి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యరకమాన్ని చేపట్టారు. ఇందులో హుండీల ద్వారా రూ.1,33,56,261 రాగా, బంగారం 3 గ్రాముల 400 మి.మీ., సిల్వర్ 32 కేజీల



700 గ్రాములు వచ్చిందని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హుండీ పర్యవేక్షణ అధికారి ఎస్.వెంకటేష్, దేవస్థాన పర్యవేక్షకులు, అర్చకులు, సిబ్బంది, యూనియన్ బ్యాంకు సిబ్బంది, ఉరుకుంద సిబంది, శ్రీ భ్రమరాంబ సేవాసమితి సిబ్బంది పాల్గొన్నారు.

# కూలీ డబ్బులకు అశ పడి ప్రాణాలమీదకు తెచ్చుకోకండి



**కోవెలకుంట్ల, అగస్టు 12,ప్రభాతవార్త** వ్యవసాయ పనులకు ఇతర ప్రాంతాలకు వెల్లితే అదిక మొత్తంలో కూలీ వస్తుందని అశపడి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని యస్ఐలు మల్లికార్జునరెడ్డి, అనీల్‌లు చెప్పారు. అనునిత్యము ఉదయం సాయంత్రము పరిమితికి మించిన లోడు అటోల్లో కూలీలు ఇతర ప్రాంతాలైన దోర్నిపాడు, చాగరాజువేములు,కొత్తపల్లె, డబ్బు గోవిందిన్నె, కానాల, అలూరు, మాయలూరు బనగానపల్లె అలాంటి ప్రాంతాలకు వరి నాట్లు, స్పీడుపత్తి పనులకు వెళ్లుతున్నారు. అయితే అటోలో పరిమితికి మించి కూలీలను ఎక్కించుకుని వెల్లడము వల్ల ఎక్కడైన అనుకోని విదముగా ప్రమాదము జరిగితే ప్రాణాలుగాలిలో కలిసి పోతాయని అందుకే కూలీడబ్బులకు అశపడి ఒకే అటో చాలా మంది వెల్లవద్దని అసరము అయితే రెండవ అటోను ఏర్పాటు చేయాలని పొలం యజమానులను అడుగాలని అలా చేయక పోతే కూలీ పనులకు రామని ముఖాన చెప్పాలని కూలీలకు యస్ఐలు చెప్పారు. కావున దీని గురించి ప్రతి ఒక్కరు కాసేపు అలోచించకుని కూలీ పనులకు వెళ్లాని చెప్పారు.

# ఇస్వీ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్



**ఆదోనిటౌన్, ఆగస్టు12, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ఇస్వీ పోలీస్‌స్టేషన్‌ను మంగళారం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేసుల పెండింగ్ వివరాలు, రికార్డులను, సిబ్బంది పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాని డీయస్పీ హేమలత, తాలూకా సీఐ నల్లప్ప, ఎస్ఐ డాక్టర్ నాయక్‌కు సూచించారు. పోలీస్‌స్టేషన్లకు వచ్చే వారి పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. అక్రమ మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు.

# ఉరుకుంద లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో జిల్లా ఎస్పీ



**కౌతాళం, ఆగస్టు12, ప్రభాతవార ;** రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒక్కటైన ఉరుకుంద ఈరన్నస్వామి (లక్ష్మీనరసింహస్వామి) వారిని మంగళవారం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ దర్శించుకున్నారు. ఆయన ఆలయ డిప్యూటీ కమిషనర్ కె.వాణి, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. శ్రావణమాస ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని దేవస్థా ్థన డీసీ, సిబ్బందికి సూచించారు. భక్తులకు అందుబాటులో పోలీసులు ఉంటారని, పోలీసుశాఖ సేవలను వినియోగించుకోవాలన్నారు.

# నంద్యాల జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి**

**నంద్యాల టెక్కె, 12 ఆగస్టు, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో రాబోయే రెండురోజులు అనగా 13, 14వ తేదిలలో భారీ నుండి అతి భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించిందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. నంద్యాల జిల్లాకు 13వ తేదిన ఆరెంజ్, 14న ఎల్లో అలర్టులను వాతావరణ శాఖ సూచించిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. భారీవర్షాల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు ఆర్డీఓ కార్యాలయంలో తక్షణం కంట్రోల్ రూంలు, అలాగే ప్రతి తహశీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నదులు, వంకలు పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే అధికారులు సూచించిన సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు.అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే కంట్రోల్ రూమ్ నంబర్లకు ఫోన్ చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.